**ప్రచురణార్ధం**

**సెప్టెంబర్ 15, 2017**

మెట్రో ప్రయాణికులకు చివరి మైలు వరకు ప్రయాణ సౌకర్యాన్ని అందించడానికై ఇతర ప్రజా రవాణా సౌకర్యాలని హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజక్ట్ తో అనుసంధానించే దిశగా పనులు జరుగుతున్నాయి అని హైదరాబాద్ హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్ లో ట్రాఫిక్ ఇంఫ్రా టెక్ సంస్థ గురువారం (14.09.2017) నిర్వహించిన 'ఫ్యూచర్ మొబిలిటీ చాలంజెస్ & సొలుషన్స్' ప్యానల్ చర్చలో పాల్గొంటూ మెట్రో రైలు ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. దేశంలోని ఇతర మెట్రో రైల్ ప్రాజక్టలతో పోలిస్తే హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజక్ట్ శ్రేష్ఠమైనదిగా పేర్కొన్నారు. కమ్యూనికేషన్ ఆధారిత రైలు నియంత్రణ, అతి తక్కువ విద్యుత్ వినియోగం, ఏక స్తంభం పైన సమతుల్య కాంటీలివర్ పద్ధతిలో నిర్మింపబడిన స్టేషన్లు వంటి ఆధునిక సాంకేతిక సౌకర్యాలతో కూడిన హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజక్ట్ ప్రపంచంలోని మెట్రో రైల్ ప్రాజక్ట్ లలో అతి శ్రేష్ఠమైనదిగా ఆయన పేర్కొన్నారు.

పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ప్రాజెక్ట్ ప్రత్యేకతలని వర్ణిస్తూ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి ప్రజా రవాణాలో స్మార్ట్ టికెటింగ్, స్మార్ట్ పార్కింగ్, స్మార్ట్ ప్రాయాణం వంటి సౌకర్యాల ప్రాముఖ్యతని వివరించారు. మెట్రో ప్రయాణికులు సురక్షితంగా తిరగడానికి, హైదరాబాద్ నగర వ్యాపార సామర్ధ్యాన్ని పెంచడానికి, మెట్రో వయాడక్ట్ క్రింద స్కై వాక్ ల నిర్మాణం మున్ముందు యే విధంగా జరుగుతుందో ఆయన వివరించారు. హైదరాబాద్ నగరాన్ని విశ్వ నగరంగా దిద్దడానికై తెలంగాణ ముఖ్య మంత్రి శ్రీ చంద్రశేఖర రావు గారి సూచనల ప్రకారం హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ చేపట్టిన నగర పునర్ నిర్మాణ, సుందరీకరణ పనులను గురించి ఆయన వివరించారు. రవాణా ఆధారిత అభివృద్ధి (TOD) పై అడిగిన ఒక ప్రశ్నకి సమాధానమిస్తూ శ్రీ రెడ్డి మెట్రో కారిడార్లకి ఇరుపైపుల 300 మీ స్థలాన్ని TOD జోన్ గా గుర్తించి మెట్రో మాల్స్ ని నిర్మించడానికై నిర్మాణ మినహాయింపులని తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించింది అని ఆయన పేర్కొన్నారు. అధునాతనమైన పార్కింగ్ సౌకర్యాలని కూడా మెట్రో స్టేషన్ల దగ్గర కలిగించాము అని ఆయన అన్నారు.

అనంతరం ఎండీ హెచ్ ఎం ఆర్ వేర్వేరు స్టాల్స్ లోని ఆటోమాటిక్ పార్కింగ్ టెక్నాలజీ, స్మార్ట్ మొబిలిటీ ఆప్, రహదారి పెయింటింగ్ యంత్రాలు, బారియర్ & బూం గేట్లు, మొదలగు అధునాతన పరికరాలను సందర్శించి , హైదరాబాద్ నగరంలో ఈ అధునాతన సాంకేతిక సౌకర్యాలని ప్రవేశపెట్టడానికి కొన్ని కంపనీలతో చర్చలు జరిపారు.

**పౌర సంబంధాల అధికారి**

**హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్**




**హైదరాబాద్ హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్ లో ట్రాఫిక్ ఇంఫ్రా టెక్ సంస్థ గురువారం (14.09.2017) నిర్వహించిన 'ఫ్యూచర్ మొబిలిటీ చాలంజెస్ & సొలుషన్స్' ప్యానల్ చర్చలో పాల్గొన్న మెట్రో రైలు ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి**




**హైదరాబాద్ హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్ లో ట్రాఫిక్ ఇంఫ్రా టెక్ సంస్థ గురువారం (14.09.2017) నిర్వహించిన 'ఫ్యూచర్ మొబిలిటీ చాలంజెస్ & సొలుషన్స్' ప్యానల్ చర్చలో హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు ప్రత్యేకతలని వివరిస్తున్న  ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి**




హైదరాబాద్ హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్ లో ట్రాఫిక్ ఇంఫ్రా టెక్ సంస్థ గురువారం (14.09.2017) నిర్వహించిన 'ఫ్యూచర్ మొబిలిటీ చాలంజెస్ & సొలుషన్స్' ప్యానల్ చర్చలో రవాణా ఆధారిత అభివృద్ధి (TOD) పై అడిగిన ఒక ప్రశ్నకి సమాధానమిస్తున్న హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి




గురువారం (14.09.2017) ఆటోమాటిక్ పార్కింగ్ టెక్నాలజీ,  స్మార్ట్ మొబిలిటీ ఆప్, రహదారి పెయింటింగ్ యంత్రాలు, బారియర్ & బూం గేట్లు, మొదలగు అధునాతన పరికరాలను  సందర్శిస్తున్న హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి




గురువారం (14.09.2017) ఆటోమాటిక్ పార్కింగ్ టెక్నాలజీ,  స్మార్ట్ మొబిలిటీ ఆప్, రహదారి పెయింటింగ్ యంత్రాలు, బారియర్ & బూం గేట్లు, మొదలగు అధునాతన పరికరాలను  సందర్శిస్తున్న హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి